“క్రౌన్ హై?-” దారి మీద లాఠీతో కొడుతూ, కాలనీలో గస్తీ తిరిగే గూర్ఖా గదమాయించే సరికి, గూర్ఖాని ఉలికిపాటు పడుతున్న సూర్యారెడ్డి, రాధాకృష్ణ, అదిరిపడి లేచి నిలబడ్డారు.

విలువెల్లా వణికిపోతున్న వీళ్ళిద్దరి వాలకం పరికించిన గూర్ఖా “రామ్! రామ్! సాబ్ లోగ్ హై క్యా! గిరిధా నై సై బహదూర్ హూం సాబ్ — గూర్ఖా హూం” అంటూ నవ్వుకొంటూ ముందుకి సాగిపోయాడు.

“మన గూర్ఖా అనుకోలేదు గురూ! అనవసరంగా కంగారు పడ్డాం” గూర్ఖా వెళ్ళిన దారివైపే చూస్తూ అన్నాడు, రాధాకృష్ణ.

“ఆ! నగం నిద్రలో అదిరిపడి లేచాం కాబట్టి ఏదో కొంచెం బిత్తరపోయాం గాని, లేకపోతేనా —” ఈ సారి ధీమాగా అన్నాడు రెడ్డి. “ఏమ్మి గుర్తుపట్టా డంటావా?” లోపలే అనుకోబోయి పైకే అనేశాడు

“ఆ, ఏమోలే! మన సిల్కు లుంగీలు, శాలువలు, అవతారాలు చూసి, కాపలా డ్యూటీ వచ్చిన కాలనీ వాళ్ళేనని గ్రహించి ఉంటాడులే”

“ఇష్మిహీ” అని నవ్వేటి నవ్వేసి వెంటనే మాట మార్చేశాడు రెడ్డి—“వాడు సిన్సియర్ ఫెలో, బ్రదర్! వీడి కాపలా దాబు, మన కాలనీ సంఘం వాళ్ళు అనవసరంగా మనల్ని పంపుతున్నారు. ఆ సాంబడు ఒక్క రాత్రి కూడా కాపలాకి రాలేదు! మన లాంటి వెర్రివాళ్ళం, నిద్ర పాడు చేసుకొంటూ ఒక్కొక్కరిలా పడిగాపులు కాస్తున్నాం గాని, మన మిక్కడ కాపలా ఉన్నప్పుడు, ఎవడైనా వెళ్ళి మన ఇళ్ళే దోచుకుంటే ... ఇక నేను రాను బాబూ, ఎవరొచ్చి బతిమాలినా, దబాయించినా ... ఆ అప్పుట్టు పై పెంటయిందోయ్.”

సూర్యారెడ్డి నగరంలో బందిపోటు దొంగతనాలు జరుగుతున్నాయన్న వార్తలు వచ్చిన వెంటనే ఇంట్లోని నగలన్నిటితో సహా ఎప్పుడో పెళ్ళయిన కొత్తలో మామగారు కొనిచ్చిన వాచీని గూడా బ్యాంకు లాకర్లో దాచేశాడు.

“అరే మనాడు దాటుతోంది రెడ్డీ ఇహ మనం ఉండలేం కాని పోదాం — పక్క వీధిలో కాసేపు వెళ్ళి అక్కడి పెట్రోలింగు వాళ్ళని లీడర్ని కలిసి చెప్పి పోదాం. లేకపోతే మన మిప్పటి వరకూ సిన్సియర్‌గా ఈ వీధిలో కాపలా కాశామని అనుకోరేమో పెదన నంత ...”

“గాడిద గుడ్డులే! వాళ్ళంతా ఇప్పటి వరకూ ఉన్నా రంటావా ... చల్లగా ఎప్పుడో చెక్కేసి ఉంటారు. అయినా వాళ్ళంతా ఆ సాంబడి ఇల్లున్న వీధిలోనే ఎక్కువగా కాపలా కాస్తారు చూడు మెహర్బానీకోసం ... ఏమిటో వాడి గొప్ప బోడి గొప్ప...” పలరు సాంబడంటే తనకున్న అక్కసుని ఇంకో సారి వెళ్ళగక్కి తమ ఇళ్ళున్న వైపే సూర్యారెడ్డి దారి తీసే సరికి ఇక చేసేదేం లేక అతన్ననుసరించాడు రాధాకృష్ణ.

వాళ్ళిద్దరూ హైద్రాబాద్ నగరం శివార్లో ఉన్న ఒక కాలనీలో ఈ మధ్యనే ఇళ్ళు కట్టుకొన్న మిత్రులు- ఒకే ఆఫీసులో పని చేస్తున్న వాళ్ళు—ఇటీవల జంట నగరాల్లో ముఖ్యంగా శివార్లలో ఉన్న కొత్త కాలనీల్లో బందిపోటు దొంగతనాలు ఎక్కువయి గొడ్డళ్ళు, కత్తులతో ఉత్తరాదికి చెందినట్లు చెప్పబడుతున్న దొంగలు కార్లలో దర్జాగా వచ్చి ఆడవాళ్ళ మెడల్లోని మంగళసూత్రాలతో సహా దొరికిందంతా దారుణంగా దోచుకొని పోతున్న సంఘటనలు రోజూ జరుగుతుండటంతో నగరవాసు లందరికీ గగ్గోలెత్తి పోయింది. ప్రతి కాలనీలోను భయాందోళన పూరితమైన వాతావరణం నెలకొంది. అయితే ఒక గొప్ప మంచి పరిణామం ఏమంటే అన్ని కాలనీ లోను ప్రజలు తమ ఆస్తుల రక్షణకు పూర్తిగా రక్షకభటుల మీద ఆధారపడి ఉండరాదన్న జ్ఞానోదయం కలిగినవాళ్ళై తాముగా ప్రజారక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకొని వారానికోసారి ఇంటికొకరికి డ్యూటీ పడేలాగు ప్రతి రాత్రి పన్నెండు గంటల నుండి తెల్లవారు జామున నాలుగు గంటల వరకు వీధికో



ఇద్దరు చొప్పున మొత్తానికి కాలనీకి కనీసం ఇరవై మంది అన్ని వీధులను కాపలా కాసే ఏర్పాట్లు చేసుకొన్నారు. చందాలు వసూలు చేసి ప్రతి ఇంటికి పెద్ద పెద్ద లాఠీలు విజిల్సు కొని సరఫరా చేశారు. కొంతమంది గృహిణులు కారం పొట్లాలు కూడా సిద్ధం చేసి పెట్టుకొన్నారు.

తమ ఇళ్ళవైపు దారి తీసిన సూర్యారెడ్డి, సాంబశివరావు ఇల్లు రాగానే కాలికేదో అడ్డం వచ్చినట్లుగా ఒక్కసారిగా ఆగిపోయాడు. “మామ రాధాకృష్ణా! అసోసియేషన్ వాళ్ళు చెప్పి [illegible] రాత్రులంతా బం [illegible] లైట్లేసి ఉంచుతున్నాం కదా!... వరి [illegible] బడు అన్ని లైట్లు ఆర్పేసి నెచ్చగా తొంగున్నాడు చూడు—ఉండు బ్రదర్! ఒ చిన్న తమాషా చేద్దాం, కారెత్తిపోవాలి సాంబడు...”అంటూ జేబులోంచి విజిల్ తీసి నోట్లో పెట్టుకొన్నాడు.

“ఛ! ఛ! వద్దు గురూ . . . నువ్వు విజిల్ వేస్తే ఈ ఇంట్లో వాళ్ళు కారెత్తిపోవటం ఎలా ఉన్నా మన పెట్రోలింగు వాళ్ళు పరుగెత్తుకొని వస్తారు, ఇక్కడేదో దొంగలు పడ్డారేమో అని — వద్దు గురూ. . .”

ఇంకా వారిస్తూ ఏదో చెప్పబోతుండగా సైరన్ మోతలా వినిపించిన విజిల్ మిని మింగుకునిపోయాడు. రెడ్డికూడా విజిల్ ఊదడం మానేసి తల వంచేసుకుని ఏదో గొణగసాగాడు.

రిటైర్డు మిలటరీ ఆఫీసరు ‘వినాసాల నాయుడు’గారు ఒక్కసారిగా ఉలిక్కి పడి లేచి, దిండు కింద లోడు చేసే ఉన్న రివాల్వరు వైపు చేతులు సాచాడు.

బాత్రూం కని, బయలుదేరిన వెంకటేశ్వరరావు, విజిల్ వినపడగానే ఉన్న చోటనే కొయ్యబారిపోయి, గమ్యం చేరకుండా పని పూర్తి చేసుకొన్నాడు.

ఇంకో చోట వస్తాదు నాయుడుగారి రెండో భార్య జగజా వణికిపోతున్న భర్తను కౌగిల్లో పెనగిన లతని కందర్పి ‘ఇంతేనా స్త్రీ ప్రతాపం’ అన్న రీతిలో ఊగుడిచ్చుగా చూసి కిటికీలో ఉన్న విజిల్‌ని ధైర్యంగా అందుకొని ఊదబోయిందల్లా, కిటికీ ఇర్రన్న కదలటం గాంచి కంగారు పడిపోయి ఉన్న చోటనే కుప్పలా కూలిపోయింది.

అప్పటివరకు తమాషాగా తన పెద్ద పెద్ద కళ్ళు అమాయకంగా తిప్పుతూ మంచం మీద కూర్చుండి పోయిన వాళ్ళ బాలుగేళ్ళ ‘‘చిట్టిగాడు’’ హీరోలా ఒక్కసారి గెంతి అమ్మ చేతిలోంచి విజిల్‌ని లాక్కుని శక్తి కొద్దీ గట్టిగా ఊదాడు.

వెంటనే పక్క ఇంట్లోని ‘బ్రహ్మచారి’, అసోసియేషన్ వాళ్ళు సప్లై చేసిన విజిల్‌ని ఒకసారి ముద్దు పెట్టుకొని, రెండు చేతులతో కళ్ళు గట్టిగా మూసుకొని, మరీ గట్టిగా ఊదాడు. ఆ వెంటనేఇంకో ఇంట్లోని మరొకడు వాటాల్లోని వాళ్ళు, ఉమ్మడి కుళాయి దగ్గర, నీళ్ళ కోసం, డబ్బు లాడు కొనేంత గట్టిగా, నిశ్కంటంగా, ఐకమత్యంగా ఒక్కుమ్మడిగా తమ విజిల్సు మారుమ్రోగించారు- ఇక దాంతో అడవి లోని కార్చిచ్చులా, ఈలల మోత కాలనీలోని అన్ని వీధుల్లోకి, పక్క కాలనీలకుకూడా పాకిపోయింది. కాలనీలోని వెయ్యిన్నొక్క ఇళ్ళల్లోని విజిల్సు ముందు భయం భయంగా ఆర్తనాదాల్లా మొదలైనా నెమ్మదిగా ఉత్సాహాన్ని పుంజుకొని రెచ్చిపోసాగాయి. గదుల్లో నెచ్చగా పడుకొన్న బొచ్చు కుక్కలు, గేట్ల దగ్గర కట్టివేయబడ్డ ఆల్సేషన్ డాగ్స్, ఊరకుక్కలు ఒక్కుమ్మడిగా పైదోడు పలికాయి. కొన్ని ఇళ్ళల్లోని టెలిఫోన్లు పోలీసు కంట్రోలు రూములో అంతేల ద్వారా లంకె కలిపాయి.

“క్యాహై. కౌన్ హై. . .” రౌండు పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన గూర్ఖా పంచుకంఠం ఈలల విందుగా వినిపించింది. ఒక తలుపు తెరచుకొనింది, భయం భయంగానే నెమ్మదిగా, మరి కొన్ని గేట్ల కిర్రు కిర్రుమన్నాయి.పక్క వీధుల్లో ఇంకా గస్తీ తిరుగుతున్న వలంటీర్లు ధైర్యం పుంజుకొని అటు పరుగెత్తారు ఇళ్ళల్లో మంచాల క్రింద దాచుకొన్న కర్రలను చేపట్టి, కొన్ని శాల్తీలు, బయటకు ఉరికాయి. రోడ్డు మీద లుంగీల రెపరెపలు, పద ధ్వనులు, లాఠీల చప్పుళ్ళు, అధికమవ్వసాగాయి.

అంతకంతకీ ధైర్యం పుంజుకొని కర్రలు పుచ్చుకొని బయటకు రాగలిగిన మగధీరుల సంఖ్య ఎక్కువయింది.

క్యాహై. . . చోర్ కహా ఎక్కడ? దొంగ ఎక్కడ? ... ఎటు పారిపోయాడు? ఎక్కడని దొంగ ఎక్కడ? ఎటు పారి పోయాడు.

విజిల్సు యు ది కెల్లొచ్చింది తొలుత? దొంగ లెంతమందొచ్చారు టోయ్?

ఆ పక్క వీధిలో పడ్డారట. . .

“అలాగా ఏదండీ. ఛలో ఛలో. జల్ది అగెత్తండి. కాసేపటికి పంతులు తిరిగి వచ్చి వాళ్ళకే ఉపదేశించాడు” కార్లో వచ్చారటండీ దొంగముండా కొడుకులు.హారాకాం వైపరీత్యం...“అవును గ్రీన్ కార్లో వచ్చాడంట. బెంక్ కాలనీలో మా [illegible] రెండు వెంబరింట్లో పడ్డారట-నలుగురు ముసుగు లేసుకొని వచ్చి-మరేమో ముందు ...వరండాలో పడుకొన్న గుర్ఖాని... మరేమో . . .

“తగ్గవయ్యోయ్ కట్టి పెట్టవోయ్— అరే! మార్వాడి కొట్టు దగ్గర అంతమంది జనం ఉన్నారేంటి—పదండి, అక్కడే ఏదో జరిగింది.

అసలు మన కాలనీలో కాదంట! సంతోష్ నగర్ కాలనీలో నంట కదా—”

“అబ్బే! పబ్లిక్‌గా వాడు నాయ్-ఒకరిద కొట్టుట్లిచ్చిరు—

“అవును రెండు వందల మంది పైనే ఉంటారు పక్క కాలనీల వాళ్ళుకూడా వచ్చారుఆపదలో మనల్ని ఆదుకోడానికి-ఇలా ఉండాలి ఐకమత్యం—శభాష్!

“మొన్న మూసారాంబాగ్‌లో ఒక కంట్రాక్టరింట్లో పడారట. . . పాపం ఆడాళ్ళ మంగళసూత్రాలుకూడా. . .”

“కంట్రాక్టరిల్లే అప్పి-కొంపా డాక్టర్ . . . టూ జనాం డే రుపీడా. . .”

“ఆ, ఇంకా ఎక్కువే ఉన్నా, బ్లాక్ మనీ అయితే ఎలా చెప్పుకుంటారు స్వామీ! . . .”

“అతేదో కాలనీలో, ఒక [illegible]న లక్ష్మి డింటికి ఆరవ్ కంట్లేస్ మంచేవాడట్ట విననే ఈ బందిపోటు ముందు కొడుకులికి ఇన్నర్యేవ మెదా వెళ్ళిందో కాని. . . రెవ్ రికార్డురు వస్తేరాలు—”

“ఎవడా నువ్వు ఇక్కడ తెంటుకున్నావు గట్టిగా నిలదీయండి ఎక్కడివాడో, మా సాబ్ కూడా మనతో కలిసిపోతారు సుమా.

ఇలా కలగూరగంపలా సాగిపోతున్న సంభాషణలు ఒక్కసారిగా ఆగిపోయాయి. బూట్ల టకటక వినిపించటంతో. . . పోలీస్-పోలీస్ వాళ్ళు వస్తున్నారు.

“పోలీసులు కాదు నాయనా అప్పుడే ఎందుకు-వస్తారు ఇంకా కుక్కలు మొరిగి ఆరు నెలలు కాలేదు కదా—”

పోలీసు ఇన్‌స్పెక్టరు రానే వచ్చాడు.

“అసలు మొదట విజిల్ వేసింది ఎవరు?”

“అరే, భలేఅడిగారు ఇన్‌స్పెక్టర్‌గారూ-”

“ఏలాగైనా పోలీసులుబ్రహ్మస్వామీ!-”

మొత్తానికి కొంచెం సేపు తర్జన భర్జన అయిన తరవాత పోలీసులుకూడా అసలేమీ జరగలేదని,ఇదంతా ఎవడో ఆకతాయి చేసిన కొంటెపని ఫలితమని, కాలనీ వాసు లంతా, అనవసరంగా, కంగారు పడ్డారని, తేల్చేశారు.

తెల్లవారేసరికి పత్రికలలో ఓ ముఖ్య వార్త జంట నగరాలలో, ఒక కాలంగా దోపిడీలు, దొంగతనాలు చేస్తూ ప్రజల్ని భయకంపితుల్ని చేస్తున్న దొంగలలో కొందరు పట్టుబడ్డారని, మిగిలినవారు రాష్ట్రం వదిలి పారిపోయారని, ఇక ప్రజలు రాత్రింబవళ్ళు హాయిగా నిద్ర పోవచ్చునని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

అయితే రాత్రి మా కాలనీ జరిగింది. వడ్లగింజలో బియ్యపుగింజ. . . కాదు అదిగో తోక అంటే ఇదిగో పులి. . .

-చేగొండి రామజోగయ్య



ఫ్యాక్టంఫాస్

60 శాతం అమ్మోనియం సల్ఫేట్ మరియు
15 శాతం గంధకము కలిగియున్న ఏకైక ఎరువు

అన్ని రకాల పంటలకు మరియు
అన్ని విధాల నేలలకు అనుగుణమైన అతి
శక్తివంతమైన ఎరువు...

ఫ్యాక్టంఫాస్ మీ పంటలకు అత్యవసర పోషక పదార్థము లైన—నత్రజని భాస్వరామ్లము మరియు గంధకములను అందించగలదు. ఫ్యాక్టంఫాస్ నీటిలో పూర్తిగా కరిగిపోవుట వలన వాటి సారము వెంటనే మొక్కలకు పడుతుంది.
అన్ని ఎరువులకన్న ఫ్యాక్టంఫాస్ అతి శీఘ్రముగాను మరియు ఎక్కువ లోతు గాను భూమిలోనికి ప్రవేశించును.
ఇది వర్షముపై ఆధారపడిన మరియు నీటి సౌలభ్యమున్న పంటలకు అమ్లము లేక క్షారముగల నేలలకు ఆదర్శమైన ఎరువు.

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్
ట్రావంకూర్ లిమిటెడ్
విక్రయ ఆఫీసు : 11-5-460/1, రెడ్‌హిల్స్
హైదరాబాదు-500 004

ASP-FACT-771



అది ఓ బల్బ్.
అది కాంతి నిస్తుంది.
అది ప్రకాశవంత
మైన కాంతి నిస్తుంది.
అది చిరకాలం మన్నుతుంది.
అది హెచ్.ఎమ్.టి.
విశిష్టతకూ, నమ్మకకూ మారు పేరన్న మాట.

హెచ్.ఎమ్.టి. hmt
బల్బులు-మాజీవితంలో వెలుగులు.

HMT/842 Tel.

దేవీ ఉపాసన ప్రాముఖ్యం

కుమారి పుట్టపర్తి నాగపద్మిని

భారతదేశంలో శక్తి ఉపాసన ప్రాచీన కాలం నుండీ ఉన్నది. మొహంజోదరో హరప్పా త్రవ్వకాలలో కొన్ని దేవీ మూర్తులు దొరికాయట! ఇందువల్ల ఈ ఉపాసన మనదేశంలో అతిప్రాచీన మైనదని నిస్సందేహంగా చెప్పవచ్చును.

వేదాలలో శక్తి సంబంధమైన అనేక మంత్రాలున్నాయి. ఋగ్వేదం ప్రకారం అఖిల బ్రహ్మాండాన్ని నడిపించే మహామహిమోపేతమైన శక్తి దేవీ శక్తి. ఇక ఉపనిషత్తులలో ‘మహాశక్తి’. సంకేతరూపంగా కనిపిస్తుంది. బ్రాహ్మణ, ఆరణ్యకాలలో సరస్వతి, గాయత్రి సావిత్రి ఇత్యాది నామాంతరాలతో కనిపిస్తుంది. శృతిలో దేవీశక్తి బ్రహ్మశక్తిగ వర్ణితం. దేవీ భాగవతమంతా జగజ్జనని లీలావర్ణనమే గదా!

బౌద్ధ జైనమతాలలో కూడా శక్తి ఉపాసన ఉన్నది. బౌద్ధులలో వారి దేవీ శక్తి పేరుతార. ‘ఉగ్రతారా పంచాంగము’ ‘తారాకల్పలత’ ‘తారాప్రదీపము’ ‘తారా తత్వము’ ఇత్యాది గ్రంథా లున్నాయట! శ్రీలంకలో ‘మణిమేఖల’ అనే పేరుతో దేవీ ఉపాసన జరుగుతుంది. జైన గ్రంథాలలో ఆ ప్రసక్తి లేదు. కాని వారి క్షేత్రాలలో దేవీమూర్తులు కనిపిస్తాయి. ఇదిగాక, విదేశాలలో కూడా ఈ ఉపాసన నామాంతర భేదంతో ఆచరణలో ఉన్న దని కొందరి పరిశోధనవల్ల తేలింది.

ప్రపంచంలో మహాశక్తి ఉపాసన ఇంతగా వ్యాపితం కావడానికి కారణ మేమిటి? పుంభోపాసన, ఆంరికాల ప్రభావంవల్ల పురుషదేవతల కన్నా, స్త్రీ దేవతా ఉపాసనే, ప్రపంచంలో విశేష ఫల సిద్ధి మహాలకంగా ఎంచుతున్నారు. బీజంలో అంకురం. అగ్నిలో జ్వాల, ఆకాశంలో అవకాశం, ధృతి, కీర్తి, బుద్ధి, శ్రీ, స్మృతి, శ్రద్ధ, మేధ, దయ, లజ్జ, శాంతి, నక్కు ఇవన్నీ స్త్రీ రూపాలే. ‘మాతృదేవోభవ’ ‘న మాతుఃపరందైవతమ్’ వంటి ఆర్యసూక్తులలో స్త్రీకి ఉన్న ప్రాతినిధ్యం చాలా గొప్పది. సచ్చిదానంద పరబ్రహ్మయొక్క స్వాభావికమైన శక్తిని శాక్త సంప్రదాయములో ‘పర దేవత’గా పూజించడం జరుగుతున్నది. దుర్గ ఉపాసకులు ఆ దివ్యశక్తి స్వరూపాన్ని పరం మంత్రాలలోనూ ‘మాతృక’ మూలాక్షర రూపంలోనూ శబ్దంలో అర్థ ప్రదాయినిగనూ, జ్ఞానంలో చిన్మయాతీత మైన శక్తిగనూ, ఇంకా అనేకరూపాలలో చూడగలరు.

“మంత్రాణామ్ మాతృకాదేవి
శబ్దానామ్ జ్ఞాన రూపిణి
జ్ఞానానామ్ చిన్మయాతీతా
శూన్యానామ్ శూన్య సాక్షిణీ
యస్యాః పరతరం నాస్తి
సైషా దుర్గా ప్రకీర్తితా”—

సాంఖ్య శాస్త్రంలో ఈ ప్రకృతినే ‘అవ్యక్తము’ అని సంబోధిస్తారు. శారీర వికారాలయిన మోహ, అహంకార, రాగద్వేష ఆను, వాసనా ప్రతీకములైన మధుకైటభ మహిషాసుర, శుంభ నిశుంభ, ధూమ్రలోచన, చండ, ముండ, రక్తబీజాది అసురులను ధర్మ సంహారాతురాలై మహా సమర్థవంతముయిన తన అస్త్రశస్త్రాలతో ఆ దేవి సంహరిస్తుంది.

“సదైకత్వం నభేదోస్తి
సర్వదైవ మమాస్యచ
యోసా సాహమహం యాసౌ
భేదోస్తి మతివిభ్రమాత్”
(దేవీ భాగవతం)

“నేనూ బ్రహ్మ ఒకటే. నా ఇద్దరిలో కించిన్మాత్రమైన భేదమునాలేదు. నేనే బ్రహ్మను, బ్రహ్మనేను. చిత్తభ్రమ ఉన్న వారికే మేము ఇరువురు కనిపిస్తాము”

సకల చరాచర ప్రపంచాన్ని నడిపేది ఆదిపరాశక్తే, కాని గుణకార్య భేదం వల్ల శివ, బ్రహ్మ, విష్ణువుల సమాన ధర్మరూపాలైన మహాకాళి, మహాసరస్వతి, మహాలక్ష్మి అను నామాంతరాలతో పిలుస్తున్నారు.

ప్రపంచంలో వ్యాపితమై ఉన్న అనేక శక్తులలో ముఖ్యంగా పేర్కొనదగినవి ప్రాణవిద్యుదాకర్షణ శక్తులు. వీనిలో కూడా ప్రాణశక్తి ప్రధానమైనది. ప్రపంచాన్ని నడిపేటందుకై ఈ శక్తే అనేక రూపాలు దాలుస్తుంది. అందువల్లే, ఈ శక్తినిమాత, దేవి ఇత్యాదిపేర్లతో పిలుస్తారు. ‘దుర్గ సప్తశతి’లో ఈ శక్తి ‘చాముండ’ చైతన్యాత్మతో కూడినప్రాణ విద్యుదాకర్షణ శక్తుల ద్వారానే విశ్వరచన జరిగినట్లు ప్రాచీన గ్రంథాలవల్ల తెలుస్తున్నది.

ఋషులు ఈ మహిమ త్రయిని సత్వ రజస్తమో గుణ సమన్వితంగా వర్ణించి, వాటిక్రమంగా మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి అని నామకరణం చేశారు. దేవి యొక్క తమో మయశక్తిని కాళి, పార్వతి, భీమ అనే పేర్లతో పిలుస్తారు. ఆమె మహిమమే మోహం. రజోమయము శ్రీ మహాలక్ష్మిని అంబిక, శాకంభరి అన్న పేర్లతోను పిలుస్తారు. ఆమె మహిమ కర్మం. మోహమును శక్తిగా కలిగి ఉన్న సత్వమయురు పీఠ మహాసరస్వతి నామాంతరాలే కాత్యాయని, నంద, సరస్వతి.

ఆత్మబోధ అ వ్యత్వమే ‘మోహము’. స్వప్నావస్థ మృత్యువు ఇత్యాద్యవస్థలలో ‘నేను’ అన్న జ్ఞానం నశిస్తుంది. ఇదే ‘మోహము’ యొక్క యదార్థ స్వరూపం. చైతన్యప్రవాహం ‘కర్మ’. ఆత్మజ్ఞానం ‘భోగము’ చైతన్యం ద్వారా చైతన్యాన్ని గుర్తి తెలుసుకోవడమే ‘భోగం’. ఏదేని వస్తువ్యక్తిభావ విశేషాదులను ఆత్మస్థం చేసుకుని చూడడమే భోగం. అంశికంగా నైనా సంపూర్ణంగానైనా తన్ను తాను మరచిపోవటమే భోగం. లేదా ఆత్మజ్ఞానాన్ని పొందటం ‘భోగం’. స్థూలంగా చెప్పాలంటే చైతన్యశూన్యతమోహం, చైతన్య ప్రవర్యత కర్మం, స్థిరచైతన్యం భోగం. మోహానికి ప్రతిక్రియ అయిన దీని మధుకైటభులని, కర్మకు ప్రతిక్రియ అయిన కోపిష్ఠి మహిషాసురుడని భోగనికి ప్రతిక్రియ అయిన ప్రకృతి పురుషత్వాలు శుంభనిశుంభులని ‘చండీసప్తశతి’లో వర్ణించారు. ఇప్పుడి మూడు శక్తులు దేవి పని గూర్చి తెలుసుకోవాలి. సుషుప్తి స్వప్న జాగ్రదవస్థలు మానవులలోని జీవశక్తి చేసే మూడు ముఖ్యమైన పనులు. జీవుని చైతన్యాన్ని మోహాంధకారంలోని కిద్దుటం అంటే సుషుప్తి లోనికి తేవడం మళ్ళీ ఆ అంధకార జ్ఞాన శూన్యత నుండి జాగ్రుతుణ్ణి చేయుటం.అనగా‘అహం’ను అవ్యక్తం నుండి లేపి ముక్తిమైదానం లో ప్రవేశ పెట్టటం—కాళి,పార్వతి మరియు భీమ శక్తుల పని. జాగ్రుతుడైన జీవునికి సిద్ధి, విద్య, వీర్యం. సంపదల నివ్వటం ఇత్యాదులు అంబిక, దుర్గ శాకంభరుల పని. ఆ జీవిని భోగాల ద్వారా తృప్తి పరచి, జీవత్వాన్ని పరిపుష్టం చేయుటం, సర్వజ్ఞత్వాన్ని ప్రసాదించటం కాత్యాయని, నంద, సరస్వతులు చేసే పని.

సుషుప్త్యవస్థలో మోహం యొక్క మూర్త్యాకారమైన మధుమయ సుషుప్తి ‘మధు’ నామకుడైన అసురుడు. భయాన్ని కలిగించే మృత్యువు కైటభం. వ్యక్తిగత సుషుప్తి మరియు మృత్యువులు ఖండ ప్రళయాలు. విరాటరూపంలో వీనినే మహా ప్రళయాలంటారు. జీవుని ఈ ప్రళయాల నుండి రక్షించటం అనగా మధుకైటభుల వధ ‘మహాకాళి’ చేస్తుంది. మోహంనుండి జాగృతుడైన జీవునిలో ‘కర్మ’ ప్రారంభ మవుతుంది. అప్పుడే రంభకుడనే అసురుని పుత్రుడైన మహిషాసురుడు జీవుని కర్మ మోహితుడిని చేయుటం వల్ల జీవి తననే సర్వశక్తియుతునిగా తలచి భగవచ్ఛక్తిని విస్మరించటం జరుగుతుంది. అప్పుడు ఈ కర్మమోహం నుండి జీవుని రక్షించే బాధ్యత అంబిక దుర్గలపై ఉన్నది. అనగా మహిషాసుర వధ జరుగుతుందన్న మాట.

దీనివల్ల జీవదృష్టి విరాట స్వరూపమైన శక్తి వైపు మళ్ళుతుంది. ఈ స్థితిలో నీచ కార్యాలపై మనస్సును లగ్నం చేయక, ఉన్నతాదర్శాలపై శక్తిని నెర్పించే స్థిరబుద్ధి జీవునికి అలవడుతుంది. ఈ సమయంలోనే శుంభ నిశుంభులనే వారు జీవుని మోహితుని చేయగా ఈశ్వర శక్తులయిన కాత్యాయని, నంద, సరస్వతులు వారిని వధిస్తారు. ఈ విధంగా తమోగుణ రజోగుణ, సత్వగుణ శక్తి స్వరూపము లైన మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతులు జీవుని మోహాంధకారం నుండి తప్పించి సర్వజ్ఞుడిని చేస్తాయన్న మాట. ఈ విషయాలనే ‘దుర్గాసప్తశతి’ లో మరి కొంత విస్తారంగా చెప్పటం చూస్తాం.

చండి మహామంత్రాన్ని శాస్త్రప్రోక్త విధి ప్రకారము నిర్వహించే వారికి హృదయాలలో ప్రజ్ఞారూపమైన మెరుపు తీగ యించి ఆత్మ చైతన్య స్వరూపమైన చండి తన ప్రకాశాన్ని వెదజల్లుతూ విధకునికి ప్రతి మలుపులోనూ ఎదురయే అసుర రూపులయిన అవరోధాలను తొలగిస్తూ, చిట్టచివరికి అంతర్బాహ్య విహీనమై, చిదానందరూపమైన భూమాశక్తిని దర్శింప జేస్తుంది.

అందువల్ల భారతదేశంలో అనేక చోట్ల విధిగా దేవీపూజలు జరుగుతుంటుంది. ఫినీషియా, యూనాన్ వంటి ఇంకా ఇతర దేశాలలోకూడా జరుగుతుండట. విజ్ఞానరంగంలో ఇంత కృషి జరుగుతూ ‘దేవుడనే వాడు (లేక దైవీశక్తి) అసలు లేనే లేడు మానవుడే దేవుడు’ అన్న వాదం ప్రబలమయ్యే ఈ రోజులలోకూడా ఈ దేవీ ఉపాసన ఇంత విస్తరించటం చూస్తే ఆశ్చర్యమవుతుంది. మన దేశంలోనే నూటికి మించి దేవీ ఆలయాలు, పదకొండు శక్తి పీఠాలూ ఉన్నాయి.

పురాణకథ ఒకటి ఉన్నది. దక్షయజ్ఞం లోని సతిదేహ త్యాగానంతరం మహాదేవుడు ఆమె మృతశరీరాన్ని భుజంపై ఉంచుకొని, సంచారం చేయడం ప్రారంభించాడు. దీనితో ప్రపంచం అల్లకల్లోల మయింది. విష్ణువు ఇది చూసి, సతి శరీరాన్ని చక్రంతో వివిధ భాగాలుగా ఛేదించి, నలు మూలలా వానిని విసిరేశాడు. ఆయా స్థానాలు శాక్త సంప్రదాయంలో అతి పూజ్యశక్తి పీఠాలుగా వెలసినాయి. సతి శరీరంలోని కటిప్రదేశంపై భాగాలు పడిన చోట ‘శక్తి దక్షిణ మార్గోపాసన’కు,కటి ప్రదేశం క్రింది భాగాలు పడ్డ చోట ‘శక్తియొక్క వామ మార్గోపాసన’ విశేషప్రదంగా చెప్పారు. ఇది విషయాంతరం.

కంచి, మలయగిరి, మలావాడు, గుజరాతు, కొల్హాపురం, మధుర, ప్రయాగ, వారణాసి, వింధ్యాచలం, గయ, బెంగాల్, నేపాలులలో దేవీశక్తి క్రమంగా కామాక్షి, భ్రామరి,కన్యాకుమారి, అంబ, మహాలక్ష్మి, కాళిక, లలిత, విశాలాక్షి, వింధ్యవాసిని, మంగళవతి, సుందరి, సహ్యాకేశ్వరి మొదలైన పేర్లతో పూజిత మవుతున్నది.

కాశీలో నవదుర్గలైన శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి మహాగౌరి, సిద్ధిధాత్రి లను చైత్ర, ఆశ్వయుజ మాసాలలో దర్శన పూజనాదులు చేయడం వల్ల విశేష ఫలప్రాప్తి కలుగుతుందట.

దేవీ నవరాత్రాలలో మొదటి మూడు దినాలలో మన శక్తిని దుర్గ లేక కాళిక రూపంలో పూజిస్తారు. మన లోని మాలిన్యాన్ని దుర్గుణాలను నాశనం చేయుమని ప్రార్థిస్తాం. ఆ అసురప్రవృత్తులతో సంగ్రామం చేసి వాటిని సమూలంగా నాశనం చేసి అంధకార కూపభయంకరత నుండి ఆ మాత రక్షిస్తుంది. ఈ అసుర ప్రవృత్తుల నుండి బయట పడిన తరవాత సత్వగుణాశ్రయులం కావాలి. లేకపోతే తిరిగి మనలో అసురప్రవృత్తులు తలెత్తే ప్రమాదం ఉన్నది. కాబట్టి నవరాత్రి మధ్య మూడు రోజులలో ‘మహాలక్ష్మిని’ ఆ అసురి శక్తులను ఎదిరించే శక్తిని ఇమ్మని ప్రార్థిస్తాం. ఇదే సాధనాస్థితి. అప్పుడే బ్రహ్మజ్ఞాన స్వరూపిణి ‘మహాసరస్వతి’ ఉపాసన ప్రారంభమవుతుంది. ఆమె దివ్య వీణ మధుర రాగాలాపన చేస్తుంది. ఆమె శ్వేతవస్త్రాలంకరణ ఆత్మజ్ఞాన ద్యోతకం. నాదబ్రహ్మ లేక ఆత్మజ్ఞాన ప్రాప్తికి సంకేతం. భగవతి శ్రీ సరస్వతి కటాక్ష వీక్షణాలతో శుద్ధ జ్ఞానప్రాప్తి జరిగి జీవి జీవన్ముక్తు డవుతాడు.

సుభాషిత రత్నావళి

నవారయేద్గాం ధయంతీం
నచాచక్షీత కస్య చిత్,
న దివీంద్రాయుధం దృష్ట్వా
కస్య చిద్దర్శ యేద్బుధః

నీళ్ళు తాగుతువుండు ఆవును, పాలు కుడుస్తున్నప్పుడు దూడను నివారించ రాదు. అలా చేయుడం పాపం. పాలు తీసేటప్పుడు మాత్రమే దూడను నివారించవచ్చు. ఇతరుల దూడలు పాలు కుడుస్తున్నప్పుడు ఆ విషయం వారికి చెప్పడం కూడా పాపమే. ఆకాశంలో ఇంద్రధనస్సును చూచినవాడు అందులో గల దోషాన్ని తెలిసిన వాడు, దానిని ఇతరులకు చూపరాదు.

నాధార్మికే వసేద్గామే
న వ్యాధి బహులే భృశమ్,
నైకః ప్రపద్యేతాధ్వానం
న చిరం పర్వతే వసేత్.

అధర్మం, అన్యాయం ఎక్కువగా ఉన్న ఊళ్లోగాని, అనేక వ్యాధులు గల ప్రదేశంలో గాని ఉండకూడదు. ఒంటరిగా దారిన పడపడం పనికిరాదు. కొండం మీద బహుకాలం నివసించకూడదు.

—రెంటాల